

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

శుక్రవారం,26 సెప్టెంబర్ 2025

8 పేజీలు




## జిల్లాలో పర్యాటక అభివృద్ధికి మెరుగైన అవకాశాలు

- హౌస్ బోట్స్‌పై కేరళ బృందం క్షేత్ర స్థాయిలో విస్తృత స్థాయిలో పర్యటన
- సూచనలు & భవిష్యత్తు ప్రణాళికలపై చర్చ
- రాష్ట్ర ప్రభుత్వం తరపున సహాయ సహకారాలు
- కలెక్టర్ కీర్తి చేకూరి

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్:** తూర్పుగోదావరిజిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధికి విస్తృత అవకాశాలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ కీర్తిచేకూరి పేర్కొన్నారు. గోదావరి తీరం,ప్రకృతి సౌందర్యం, కడియం నర్సరీలు, సాంస్కృతిక వారసత్వం, దేవాలయాలు పర్యాటకులను ఆకర్షించే శక్తికలిగిఉన్నాయని ఆమెఅన్నారు. గురువారం కలెక్టరేట్‌లో పర్యాటక శాఖ సమన్వయంతో హౌస్ బోట్స్,క్రూయిజ్ అభివృద్ధి అంశాలపైహౌస్ బోట్స్‌బిల్డర్స్ మరియు ఆపరేటర్స్ బృందంతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా

- తరువాయి 2లో..

## రాయితీలపై రైల్వే మంత్రిని సంప్రదిస్తా

### - ఎంపీ ఉదయ శ్రీనివాస్ హామీ



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** సీనియర్ సిటిజన్స్‌కు రైల్వే రాయితీల పునరుద్ధరణపై రైల్వేశాఖ మంత్రిని సంప్రదిస్తానని కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ హామీని ఇచ్చారు. స్థానిక ఎంపీ కార్యాలయంలో కాకినాడ జిల్లా సీనియర్ సిటిజన్స్ సంఘ ప్రతినిధులు ఎంపీ ఉదయ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఎంపీ మాట్లాడుతూ టీటీడీ దేవస్థానం సీనియర్ సిటిజన్స్‌కు రోజుకు రెండుసార్లు స్లాట్స్ కేటాయించి సత్వరం దర్శన భాగ్యం కల్పిస్తుందని, ఆదిశగా రాష్ట్రంలో ప్రధాన దేవాలయాల్లో సీనియర్ సిటిజన్స్‌కు ప్రత్యేకదర్శనవేళలు కేటాయించాలని వినతిపత్రంలో కోరారన్నారు. ఈవిషయాన్ని రాష్ట్ర దేవాదాయ శాఖమంత్రి దృష్టికి తీసుకువెళతానని ఉదయ శ్రీనివాస్ హామీనిచ్చారు. సంఘ అధ్యక్షులు బుద్ధరాజు సత్యనారాయణరాజు

- తరువాయి 2లో..



## నందమూరి బాలకృష్ణను కలిసిన ఎమ్మెల్యే శిరీష దేవి

**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** శాసనసభలో హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణను రంపచోడవరం శాసనసభ్యురాలు మిరియాల శిరీష దేవి గురువారం మర్యాద పూర్వకంగా కలిసి మాట్లాడారు. తెలుగు చిత్ర పరిశ్రమలో ప్రముఖ అగ్ర నటుడు, హిందూపురం నియోజకవర్గ ఎమ్మెల్యే బాలకృష్ణను రంపచోడవరం నియోజకవర్గం శాసనసభ్యురాలు, ఏపీ గిరిజన సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీషదేవి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల మందిరంలో మర్యాద పూర్వకంగాకలిశారు. ఈ సందర్భంగా బాలయ్య బాబుతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. తెలుగు సినిమా ఇండస్ట్రీలో వైవిధ్య భరితమైన సినిమా పాత్రల్లో నటనతో మెప్పించటంలో ఆనాటి తరంలో విశ్వ విఖ్యాత నట సౌర్వబోమ అన్న నందమూరి

- తరువాయి 2లో..

## మత్స్య సంపదకు తీవ్ర ప్రమాదం

- సముద్ర జలాలు కలుషితం కాకుండా చూడండి
- బొమ్మిడి నాయకర్‌కు ఉప్పాడ పరిసర ప్రాంత మత్స్యకార నాయకుల విన్నపాలు



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్, జనసేన పార్టీ మత్స్యకార వికాస విభాగం రాష్ట్ర అధ్యక్షులు బొమ్మిడి నాయకర్ గురువారం కాకినాడ లోని ఒక ప్రైవేట్ ఆఫీస్ కార్యాలయంలో ఉప్పాడ తీర ప్రాంత గ్రామాల మత్స్యకారనాయకులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. సముద్ర జలాల్లోకలుషిత నీరుయదేచ్ఛగా పైపుల ద్వారా విడిచిపెట్టడం వల్ల మత్స్యసంపద దెబ్బతిని తమ జీవనోపాధి కోల్పోతున్నామని ఉప్పాడ తీరప్రాంతవెంబడి

- తరువాయి 2లో..

## కాకినాడ జిల్లాకు రూ.3.41 కోట్లతో క్యాన్సర్ స్క్రీనింగ్ బస్సు

### - జిల్లా కలెక్టర్ షణ్మోహన్

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించేందుకు వీలుగా క్యాన్సర్ స్క్రీనింగ్ బస్సును అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అన్నారు. బీపీసీఎల్ (భారత పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్) సీఎస్ఆర్ నిధులు రూ. 3.41 కోట్లతో అత్యాధునిక సదుపాయాలు, అధునాతన వైద్య పరికరాలతో కూడిన క్యాన్సర్ స్క్రీనింగ్ బస్సును కాకినాడ జిల్లాకు ఇచ్చేందుకు ముందుకు వచ్చింది. ఈ మేరకు గురువారం కాకినాడ కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బీపీసీఎల్ సంస్థ

- తరువాయి 2లో..



## సలాది సత్యనారాయణ కుటుంబ సభ్యులను ఆదుకుంటాం



### - మంత్రి కందుల దుర్గేష్

**పెరవలి,మేజర్‌న్యూస్ :** తీపర్రులో ఆర్టీసీ బస్సు ఇంట్లోకి దూసుకెళ్ళిన ఘటనపై మంత్రి కందుల దుర్గేష్ స్పందించారు. ఈ ఘటనలో ఒకరికి తీవ్ర గాయాలు కాగా తణుకు ప్రైవేట్ ఆసుపత్రిలో కడింపాడుకు చెందిన సలాది సత్యనారాయణ (50) చికిత్స పొందుతూమృతి చెందడంపై మంత్రి కందుల దుర్గేష్ సంతాపంవ్యక్తంచేశారు. క్షతగాత్రులను తణుకు ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్న సమాచారం తెలుసుకున్న మంత్రి కందుల దుర్గేష్ వెంటనే అక్కడి వైద్యసిబ్బందితో మాట్లాడారు. మెరుగైన వైద్యంఅందించాలనిఆదేశించారు. ఆర్టీసీతో మాట్లాడి మృతి చెందిన సలాది సత్యనారాయణ కుటుంబానికి పరిహారం అందే విధంగా చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన వెంటనే తాను కడింపాడు గ్రామంలోని బాధిత కుటుంబం ఇంటికి స్వయంగా వచ్చి పరామర్శిస్తానని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. తీపర్రు జనసేన

- తరువాయి 2లో..

# పర్యాటక అభివృద్ధికి మెరుగైన అవకాశాలు

మొదటిపేజీ తరువాయి

జిల్లాలోని టూరిజం అవకాశాలపై సమగ్ర చర్చ సాగింది. కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ , తూర్పు గోదావరి జిల్లాలో ఇకో టూరిజం, అడ్వెంచర్ స్పోర్ట్స్, హేవలాక్ బ్రిడ్జి, టెంపుల్ టూరిజం, కడియం నర్సరీ ప్రాంతాల్లో పర్యాటకులను ఆకర్షించే ప్రయత్నంలో అభివృద్ధికి పెద్ద ఎత్తున అవకాశాలు ఉన్నాయని తెలిపారు. కడియంపులంక నర్సరీలు, పిచుకలంక దీవులు, గోదావరి ఘాట్‌లు, పోలవరం ప్రాజెక్ట్ పరిసర ప్రాంతాలు ఇకో టూరిజం, క్రూయిజ్, హౌస్ బోట్స్ కార్యకలాపాలకు అనువుగా ఉన్నాయని వివరించారు. పోలవరం, కొవ్వూరు , నిడదవోలు, మునుకూడలి రాజమహేంద్రవరం, తదితర ఘాట్‌లు టెంపుల్ టూరిజం తో ప్రత్యేక ప్రాధాన్యం పొందాయని చెప్పారు. జిల్లాలో పర్యాటక ప్రాంతాల్లో అభివృద్ధి చేయాలని పర్యాటక శాఖ ప్రత్యేక దృష్టితో పని చేస్తోందన్నారు. ఈ మేరకు ప్రతిపాదనలను అందచేస్తే రాష్ట్ర ప్రభుత్వం నుంచి జిల్లా యంత్రాంగం ద్వారా తగిన సహకారం అందిస్తామని తెలిపారు. 2027 గోదావరి పుష్కరాలు నేపథ్యంలో జిల్లాలో పర్యాటక అభివృద్ధి మరింత ఉత్సాహం సంతరించుకుంటుందని, అంతర్జాతీయ స్థాయిలో సందర్శకులను ఆకర్షించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని తెలిపారు. హౌస్ బోట్ బృందం రెండు రోజుల పాటు గోదావరి పరిసర ప్రాంతాలను సందర్శించడం జరిగిందనీ అధికారులు తెలియ చేయడం జరిగింది. మొదటి రోజు బుధవారం సరస్వతి ఘాట్, పద్మావతి ఘాట్, పుష్కర్ ఘాట్ (రాజమహేంద్రవరం), గోశపాద, శివలింగ ఘాట్‌లు (కొవ్వూరు), పిచుకలంక, ధవలేశ్వరం బ్యారేజ్, కడియంపులంక నర్సరీలు, రెండో రోజు గురువారం ఉదయం పోలవరం ప్రాజెక్ట్ మరియు సమీప ప్రాంతాలు సందర్శించినట్లు తెలిపారు. హౌస్ బోట్ విధానం పైలట్‌గా ఈ ప్రాంతంలో నుంచే ప్రారంభించాలని కలెక్టర్ కోరారు.

అనంతరం కలెక్టర్ డా. కీర్తి చేకూరి మాట్లాడుతూ హౌస్ బోట్స్ అభివృద్ధి కోసం బృందం ఇచ్చిన సూచనలను సమగ్ర నివేదిక రూపంలో సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించాలన్నారు. సమగ్రంగా చర్చించి నివేదిక అందచేయాలని అధికారులను ఆదేశించారు. పర్యాటక శాఖ, జల వనరుల శాఖ, స్థానిక సంస్థలతో సమన్వయం చేసుకోవాలన్నారు. జిల్లాలోని ఘాట్‌ల వద్ద పర్యాటక సౌకర్యాలను మెరుగుపరచి, రాబోయే పుష్కరాల నాటికి హౌస్ బోట్స్ కార్యకలాపాలను ప్రారంభించే దిశగా కృషి చేయాలని సూచించారు.

# సలాది సత్యనారాయణ కుటుంబ సభ్యులను ఆదుకుంటాం

మొదటిపేజీ తరువాయి

పార్టీ గ్రామ అధ్యక్షుడు ప్రత్తిపాటి ప్రసాద్ జనసేన కార్యకర్త కర్రీ ఆంజనేయులు ఘటనా స్థలంలో సహాయక చర్యల్లో పాల్గొన్న విషయం తెలుసుకుని మంత్రి దుర్గేష్ వారిద్దరిని అభినందించారు. ప్రమాదం జరిగిన వెంటనే గాయపడ్డ సత్యనారాయణను తన కారులో వైద్య చికిత్స నిమిత్తం తీసుకుని వెళ్లిన జనసేన నాయకుడు పత్తిపాటి ప్రసాద్ ను మంత్రి దుర్గేష్ ప్రత్యేకంగా అభినందించారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ దినోత్సవ ముగింపు వేడుకలు

కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం ఆవిర్భావ దినోత్సవం ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీ జీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ మూడు రోజులు పాటు జరిగిన ఎన్ఎస్ఎస్ ఉత్సవాల ముగింపు వేడుకలకు సభాధ్యక్షత వహించిన అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు మాట్లాడుతూ ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు సేవా కార్యక్రమాల్లోనూ, విద్యా సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ పాల్గొని వ్యక్తిత్వ వికాసం పొందాలని పిలుపునిచ్చారు. కళాశాల పరిసరాలలో, దత్తత గ్రామాలలో ఎన్ ఎస్ ఎస్ కార్యక్రమాలు నిర్వహిస్తూ వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని, విరివిగా రక్తదాన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉత్తమ సేవా అవార్డు గ్రహీత, కాకినాడ ఐడిఏ కార్యదర్శి డాక్టర్ అద్దాల సత్యనారాయణ మాట్లాడుతూ ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలకు ఒక ప్రత్యేక ప్రాధాన్యత కల్పిస్తూ విరివిగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందని, సేవా కార్యక్రమాలు అనగానే ఆదిత్య విద్యార్థులు గుర్తుకొస్తారని, విద్యార్థులు చదువుతోపాటు సేవా కార్యక్రమాల్లో



పాల్గొంటూ దేశం నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం, క్విజ్ పోటీల్లో విజేతలకు ప్రశంస పత్రాలను, బహుమతులను అందజేశారు. కళాశాలలో సేవలు అందిస్తున్న ఆయాలకు అటెండర్లకు చిరు కానుకలను అందించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఇన్చార్జి మూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి టి తేజేశ్వరరావు, విద్యార్థి నాయకులు ఎం రాహుల్, కుమార్ కె నాని మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

# కోస్టల్ రెగ్యులేషన్ జోన్‌లో అక్రమ ఇసుక తవ్వకాలను అడ్డుకోవాలి

**– అక్రమ ఇసుక తరలింపును అడ్డుకోవాలి**
**– మైనింగ్, పొల్యూషన్ శాఖ అధికారులు ఇసుక అక్రమ మైనింగ్‌కు బాధ్యత వహించాలి**



**పెరవలి, మేజర్ న్యూస్ :** కోస్టల్ రెగ్యులేషన్ జోన్‌లో అక్రమ ఇసుక తవ్వకాలను అడ్డుకోవాలి అని అక్రమ ఇసుక తరలింపును అడ్డుకోవాలి అని మైనింగ్, పొల్యూషన్ శాఖ అధికారులు ఇసుక అక్రమ మైనింగ్ కు బాధ్యత వహించాలి అని శాసనమండలి సభ్యులు వంక రవీందర్ నాథ్ శాసనమండలిలో గళమెత్తారు. సెప్టెంబర్ 25వ తేదీ గురువారం ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో శాసనమండలి సభ్యులు వంక రవీంద్రనాథ్ మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లాలో ఆచంట అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని ఆచంట మండలంలో కరుగోరుమిల్లి, కోడేరు గ్రామాలు పెనుగొండ మండలంలో నడిపూడి, సిద్ధాంతం గ్రామాలలో ఇసుక తవ్వకాలపై గ్రీన్ ట్రిబ్యునల్ నిషేధం ఉన్నప్పటికీ జెసిబిలతో ఇసుకను విపరీతంగా తవ్వి అక్రమంగా తరలిస్తున్నారని శాసన మండలి సభ్యులు వంక రవీంద్ర నాథ్ శాసనమండలి సాక్షిగా ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యపై మైనింగ్ శాఖ, పొల్యూషన్ శాఖ రెండు కూడా శ్రద్ధ పెట్టి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కోస్టల్ రెగ్యులేషన్ జోన్ పరిధిలో ఉన్న కాలవలలో ఇసుక తీయడం మూలంగా గోదావరి నదీ ప్రవాహానికి ఆటంకం కలిగి, ఏటిగట్టు బలహీనపడి పరిసర గ్రామాలు వరదలు వచ్చినప్పుడు మునిగి పోయే ప్రమాదం ఉందని,ఇక్కడి నుంచి తరలించిన ఇసుకను బాహాటంగా 30 ప్రదేశాలలో నిలవఉంచి అక్రమార్కులు ధైర్యంగా అమ్ముకుంటున్నారని రవీంద్రనాథ్ కౌన్సిల్ దృష్టికి తీసుకొచ్చారు . ఈ విషయాలు అన్ని పత్రికలలో వచ్చినప్పటికీ సంబంధిత అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్మెంటల్ అండ్ ఫారెస్ట్, క్లైమేట్ చేంజ్ అనే కేంద్ర ప్రభుత్వ శాఖ ద్వారా , రాష్ట్ర ప్రభుత్వం ఈ పరిసరాలను కాపాడవలసిన బాధ్యత ఉందని ,ఇప్పుడైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి , అక్రమార్కులపై తగుచర్యలు తీసుకొనిపరిసర గ్రామాల ప్రజలను, పరిసరాలను కాపాడాలని , ఉచిత ఇసుక విధానాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని వంక రవీంద్రనాథ్ డిమాండ్ చేశారు.

## రాయితీలపై రైల్వే మంత్రిని సంప్రదిస్తా

మొదటిపేజీ తరువాయి

మాట్లాడుతూ అక్టోబర్ 1న ప్రపంచ వృద్ధుల దినోత్సవం జరుగుతున్నందున పార్లమెంట్ సభ్యులు ఉదయ్ శ్రీనివాస్‌కు తమ సంఘం తరఫున ఆహ్వాన పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అడబాల రత్నప్రసాద్, సభ్యులు నిమ్మకాయల వెంకటేశ్వరరావు, ప్రసాద్ నాయుడు, చింతపల్లి సుబ్బారావు, రవిశంకర్ పట్నాయక్, రాజా తదితరులు పాల్గొన్నారు.

## నందమూరి బాలకృష్ణను కలిసిన ఎమ్మెల్యే శిరీష దేవి

మొదటిపేజీ తరువాయి

తారక రామారావుకి మాత్రమే సాధ్యం అయ్యిందని ఎమ్మెల్యే అన్నారు. ఆ తరువాత ఇప్పటి తరానికి అదే తరహాలో గొప్ప వైవిధ్య భరితమైన పాత్రల్లో కళను పోషిస్తూ తెలుగు సినిమా ఇండస్ట్రీలో బ్లాక్ బస్టర్ సినిమా హీరోగా బాలయ్య నిలిచారని ఎమ్మెల్యే అన్నారు. అంతేకాకుండా ఎమ్మెల్యేగా ఎన్నికల్లో వరుస విజయాలు సాధించి, రాజకీయాలలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నార న్నారు. ఇటు రాజకీయాలలో అటు చిత్రసీమలో ఒకేసారి రాణించడం అంత ఆషామాషీ వ్యవహారం కాదన్నారు. రాజకీయాలలో ఉంటూనే హిందూపురం నియోజకవర్గం ప్రజలకు సేవలు చేస్తూనే, ఇదే క్రమంలో తెలుగు రాష్ట్రాల ప్రజలకు హైదరాబాదులో బసవతారకం ఆసుపత్రి ద్వారా ఎంతోమంది పేదలకు అందుబాటులో వైద్య సేవలను అందిస్తున్నారని ఎమ్మెల్యే శిరీష దేవి అన్నారు. బాలయ్య బాబుకు భగవంతుని ఆశీస్సులు మెండుగా ఉండాలన్నారు. అంతేకాకుండా త్వరలోనే విడుదల కానున్న బోయపాటి దర్శకత్వం లో తెరకెక్కుతున్న అఖండ–2 చిత్రం మరో సూపర్ డూపర్ హిట్ కావాలని ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి ఆకాంక్షించారు.

## మత్స్య సంపదకు తీవ్ర ప్రమాదం

మొదటిపేజీ తరువాయి

ఉన్నమత్స్యకారులు ఆవేదనతో తెలియ జేశారు. ప్రముఖ సంస్థలైన అరవిందా,దివిస్, డెక్కన్ ఫార్మా కంపెనీల వ్యర్థాలను నేరుగా శుద్ధి చేయకుండా పైపులైన్ల ద్వారా సముద్రంలో కలపటం వల్ల తీవ్ర కలుషితం ఏర్పడిందని బొమ్మిడి నాయకర్‌కి వివరించారు. సముద్రంలో వేటమీదఆధారపడి జీవించే మత్స్యకారుల జీవనోపాధికి ఈ కాలుష్యం తీవ్ర ఆటంకం ఏర్పడిందని వివరించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు వేటాడినా కనీస సంపద పడటం లేదని, గడిచిన కొన్ని నెలలనుంచి తీవ్రఆర్థిక ఇబ్బందుల్లో మత్స్య కారులు అప్పులపాలయ్యారన్నారు. ఇప్పటికైనా దీనిపరిష్కారం చూపేలా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృషి చేయాలని, ఆయన మీదే మా ఆశలన్నీ పెట్టుకున్నామని మత్స్యకార నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బొమ్మిడినాయకర్‌మత్స్యకారనాయకులతో మాట్లాడు తూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కి మత్స్యకారులంటే ఎనలేని అభిమానం ఉందన్నారు. నియోజకవర్గఅభివృద్ధికి,తీరప్రాంత అభివృది ్ధకి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృషి ఎంతో గొప్పదని వివరించారు. ఇప్పటికే ఈ సమస్యపై అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, మీ అందరితో కలిసి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట్లాడుతారని ప్రభుత్వ విప్, మత్స్యకార విభాగం రాష్ట్ర అధ్యక్షులు బొమ్మిడి నాయకర్ హామీ ఇచ్చారు. అక్కడికి వచ్చిన మత్స్యకార నాయకులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జనసేన మత్స్యకార వికాస విభాగ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాల అధ్యక్షులు మల్లాడి రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వంకా కొండబాబు, ఉప్పాడ గ్రామ అధ్యక్షులు సూరాడ శ్రీను, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి మెరుగు ఇస్రోయిల్, సిరిసిన బ్రాహ్మస్వరావు తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ జిల్లాకు రూ.3.41 కోట్లతో క్యాన్సర్ స్క్రీనింగ్ బస్సు

మొదటిపేజీ తరువాయి

ప్రతినిధులు..జిల్లా కలెక్టర్ షణ్మోహన్‌కు ఒప్పంద పత్రాలను అందజేశారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ..జిల్లాలో క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించడంలో ముఖ్యమైన ముందడుగు పడిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలుసకాలంలో జరగక చాలామంది క్యాన్సర్ బారిన పడుతున్నారని ఆయన తెలిపారు. ఈ క్యాన్సర్ బస్సును మూడు నెలలలో జిల్లాకు చేరనుందని,సామాజిక బాధ్యతతో కాకినాడ జిల్లాకు క్యాన్సర్ స్క్రీనింగ్ బస్సును అందించేందుకు ముందుకు వచ్చిన బీపీసీఎల్ సంస్థ ప్రతినిధులకు జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా కృతజ్ఞత అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో బీపీసీఎల్ టెరిటరీ మేనేజర్ బి.సురేష్,సీపీవో పీ.త్రినాథ్, ఇతర ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సాక్ష్యం అంగన్వాడీ సెంటర్స్.. వాల్ పెయింట్స్ ఏవి, వసతులు ఏవి

**- చెదలు పడుతున్న తలుపులు, గోడలను చీల్చుతున్న పిచ్చి మొక్కలు**
**- 39 అంగన్వాడీ సెంటర్లకు గాను 12 సెంటర్లకు పెయింటింగ్ వర్క్ పూర్తి**
**- బిల్లులు రాని కారణంగా పనులు మందకొడిగా సాగుతున్నాయి.. ఎంపీడీవో పద్మజ**
**- ఆట వస్తువులు, టీవీలు, ఆర్వో వాటర్ ఫిల్టర్లు పంపిణీ చేసాం.. సిడిపిఓ ఆశారోహిని**



**పెరవలి, మేజర్ న్యూస్ :** అంగన్వాడి సెంటర్లను ఆకర్షణీయంగా అన్ని వసతులతో తీర్చిదిద్దాలని సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం ఇటీవల సాక్ష్యం అనే స్కీమును ప్రవేశపెట్టింది. ఈ సాక్ష్యం స్కీము ద్వారా ఎంపిక చేసిన అంగన్వాడీ సెంటర్లలో అంగన్వాడి పిల్లలకు పరిశుభ్రమైన త్రాగునీరు అందించేందుకు ఆర్ఓ వాటర్ ఫిల్టర్ ను, విజ్ఞానం కోసం వ్యక్తిత్వ వికాసం కోసం కలర్ టీవీ, పిల్లలకు ఆట వస్తువులను పంపిణీ చేసింది. ఇవన్నీ వస్తు రూపేనా రావడంతో వెంటనే అంగన్వాడి సెంటర్లకు అందించామని పెరవలి సిడిపిఓ ఆశారోహిణి మేజర్ న్యూస్ కు తెలియజేశారు. అయితే అంగన్వాడి సెంటర్లకు అందించిన టీవీలకు ఇప్పటివరకు ఫైబర్ నెట్ కనెక్షన్ ఇవ్వలేదని, ఆర్వో వాటర్ ఫిల్టర్లకు నీటి సదుపాయం కల్పించలేదని, పిల్లలు ఆడుకోవడానికి క్రీడా వస్తువులు ఇచ్చినప్పటికీ ఆడుకునే స్థలం లేదని, అంగన్వాడి భవనాలకు రంగులు వేయలేదని, నీటి తొట్టెలు అసంపూర్తిగా కట్టారని, కొన్ని అంగన్వాడి సెంటర్లకు మరుగుదొడ్లు సదుపాయం లేదని స్థానికులు అంగన్వాడీలకు పిల్లలను పంపుతున్న తల్లితండ్రులు ఆరోపిస్తున్నారు.

కొన్ని అంగన్వాడీ సెంటర్లలో కిటికీ తలుపులు డోర్స్ చెదలు పట్టి శిథిలావస్థకు చేరాయని అంగన్వాడి భవనాల గోడలపై పిచ్చి మొక్కలు పెరిగి గోడలకు పగుళ్లు వస్తున్నాయని అయినా పట్టించుకునే నాథుడే లేడని స్థానికులు ఆరోపిస్తున్నారు. వీటిపై సెప్టెంబర్ 25 వ తేదీ గురువారం మేజర్ న్యూస్ ప్రతినిధి పెరవలి సిడిపిఓ ఆశారోహిణి ని వివరణ కోరగా సిడిపిఓ ఆశారోహిని మాట్లాడుతూ చిన్న చిన్న సమస్యలు ఉండటం నిజమేనని అవి పరిష్కరించడానికి కృషి చేస్తున్నానని అన్నారు. పెరవలి మండల వ్యాప్తంగా మొత్తం 65 అంగన్వాడి సెంటర్లు ఉన్నాయని వాటిలో అంగన్వాడీలకు సొంత భావనాలు 39 సెంటర్లలో ఉన్నాయని అద్దె భవనాల్లో 13 అంగన్వాడీలు నడుపుతున్నామని మరొక 13 రెంట్ ఫ్రీ భవనాల్లో అంగన్వాడీలు రన్ చేస్తున్నామని అన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సాక్ష్యం స్కీము ద్వారా సొంత భవనాల్లో అంగన్వాడి కేంద్రాలు నడుపుతున్న 39 అంగన్వాడి సెంటర్లకు సాక్ష్యం అంగన్వాడీ సెంట్రల్‌గా అప్ గ్రేడ్ హెూదా కల్పించామని అందువల్ల వీటికి నిధులు మంజూరయ్యాయని అన్నారు.

# రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు 24 మంది ఎంపిక



పిఠాపురం, మేజర్ న్యూస్ : రాష్ట్రస్థాయి అండర్ 19 రగ్బి పోటీలకు 24 మంది ఎంపికయ్యారు. పిఠాపురం ఆర్ఆర్బి హెచ్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపిక కమిటీ డైరెక్టర్ రత్న సామ్యూల్ అధ్యక్షతన నిర్వహించిన ఎంపికల పోటీలలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుండి 110 మంది బాల బాలికలు పాల్గొన్నారు. ఈ పోటీలను కళాశాల ప్రిన్సిపల్ వి. కేశవరావు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రగ్బి అసోసియేషన్ చైర్మన్ వి. రామన్న రాజు ప్రారంభించారు. ఎంపికైన వారందరూ త్వరలో జరగనున్న రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ రగ్బి పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈ ఎంపికలలో టెక్నికల్ అఫీషియల్‌గా పీడీలు పి పద్మ. గోవింద్, పి.లక్ష్మణరావు, బి. కృష్ణార్జున, వంశీ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో డి రామకృష్ణ, కె. చిన్నబ్బాయి, పల్లా సురేష్ పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర సాధనే లక్ష్యం



సామర్లకోట, మేజర్ న్యూస్ : "ఏక్ దిన్- ఏక్ గంట - ఏక్ సాథ్ " నినాదంతో స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యంతో శ్రమదాన కార్యక్రమాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు మున్సిపల్ కమిషనర్ ఎ శ్రీవిద్య అన్నారు. సామర్లకోట మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డు సీతారామ కాలనీలో ఉన్న మున్సిపల్ పార్క్ లో గురువారం శ్రమదాన కార్యక్రమం చేపట్టారు. మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గోకిన సునేత్ర దేవి పాల్గొన్న కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ "స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణంధ్ర" కార్యక్రమంలో భాగంగా ఈ శ్రమదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ప్రతివారు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ఒక అలవాటుగా చేసుకోవాలన్నారు. అలాగే పరిశుభ్రత పై ప్రక్కవారికీ అవగాహన కల్పించి దీనిలో భాగస్వాములను చెయ్యాలాన్నారు. తద్వారా స్వచ్ఛంధ్ర సాధనకు కృషి చెయ్యాలాన్నారు. ఈ సందర్బంగా పార్కులో పిచ్చిమొక్కలు, గడ్డి తొలగించి ప్రజలు అధికారులతో స్వచ్ఛతా ప్రతిజ్ఞ కమిషనర్ చేయించారు. వర్షం పడుతున్న ఈ శ్రమదానాన్ని కొనసాగించి సేవలనందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు పాలిక కుసుమ చంటిబాబు, హెచ్ ఎం తోటకూర సాయి రామకృష్ణ, సానిటరీ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, తెదేపా నాయకులు బడుగు శ్రీకాంత్, అడబాల కుమారస్వామి, బలుసు వాసు, మెప్మా సి ఆర్పీలు, సచవాలయ సిబ్బంది, మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగినులకు ఐరన్ మాత్రల పంపిణీ

**- డి ఎమ్ హెచ్ వో వెంకటేశ్వర రావు**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఆదేశాల మేరకు జిలాలోని ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే 20-49 సంవత్సరాల వయస్సు గల ఉద్యోగినులు, మహిళా సిబ్బందికి ఐరన్ మాత్రలను పంపిణీ చేయడం జరుగుతోందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. కె. వెంకటేశ్వరరావు తెలిపారు. గురువారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా శిశు సంక్షేమ శాఖ కార్యాలయ ఉద్యోగినులు, మహిళా సిబ్బందికి ఐరన్ మాత్రలను పంపిణీ చేసి, వాటిని మింగేలా చేయడం జరిగిందన్నారు. వారానికి ఒకసారి ఐరన్ మాత్రలు వాడడం ద్వారా రక్తహీనతను నివారించవచ్చని ఆయన వివరించారు. జిల్లాలోని అన్ని శాఖల మహిళా ఉద్యోగిను లకు, సిబ్బందికి ఐరన్ మాత్రలు అంద జేయడం జరుగుతుందని వెంకటేశ్వర రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారిణి డా. పి. కోమల, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ టి. శ్రీదేవి, రాజమహేంద్రవరం డిప్యూటీ డి.ఎం.అండ్ హెచ్.ఓ. డా. పి. సరిత, కొవ్వూరు డిప్యూటీ డి.ఎం.అండ్ హెచ్.ఓ. డా.సంధ్య, ప్రోగ్రాం అధికారులు డా. శ్రీవల్లి, డా. మౌనిక, ఆఫీస్ సూపరింటెండెంట్ తారాకుమారి, డి.పి.హెచ్.ఎన్.ఓ. టి. సత్యవతి, వైద్య ఆరోగ్య శాఖ & స్త్రీ శిశు సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదిత్య యూనివర్సిటీలో ఫ్లట్టర్ వర్క్‌షాప్ నిర్వహణ



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు యూసర్ ఇంటర్ పేస్ డిజైన్ యూజింగ్ ఫ్లటర్ అనే వర్క్‌షాప్‌ను విజయవంతంగా నిర్వహించినట్లు డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డా. ఎం. శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి బ్రైనోవిషన్ ప్రైవేట్ లిమిటెడ్ నుండి కె. ఓబులయ్య మరియు ప్రవీణ్ బాబు రిసోర్స్ పర్సన్స్‌గా వ్యవహరించారు. మూడవ సంవత్సరం సి.ఎస్.ఇ విద్యార్థులు సుమారు 120 మంది ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్నారు. సెప్టెంబర్ 23 నుంచి 25, వరకు ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం 4:20 గంటల వరకు ఈ కార్యక్రమం కొనసాగింది.ఈ సందర్భంగా విద్యార్థులు ఫ్లట్టర్ ఫ్రేమ్‌వర్క్‌ను ఉపయోగించి యూజర్ ఇంటర్‌ఫేస్ డిజైన్ చేయడం, టెక్స్ట్ బేస్డ్ మొబైల్ అప్లికేషన్ అభివృద్ధి పై ప్రాక్టికల్ శిక్షణ పొందారు. వర్క్‌షాప్ చివరి రోజున ఫ్లట్టర్ విడ్జెట్లు, డార్ట్ ప్రోగ్రామింగ్ బేసిక్స్ మరియు ఖ× డిజైన్ బెస్ట్ ప్రాక్టీసెస్ను అన్వయిస్తూ స్వయంగా ప్రాజెక్టులు రూపొందించారని సి.ఎస్.ఇ విభాగాధిపతి డా. టి. సుధారాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రో-ఛాన్సిలర్ డా. ఎం.శ్రీనివాస రెడ్డి, వైస్-ఛాన్సిలర్ డా. ఎం.బి. శ్రీనివాస్, ప్రో-వైస్ ఛాన్సిలర్ ) డా. ఎస్. రమాశ్రీ, ప్రో-వైస్ ఛాన్సిలర్ డా.ఎ.రమేష్, రిజిస్ట్రార్ డా. జి. సురేష్, అసోసియేట్ డీన్ స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ డా.ఎం.వి.రాజేష్, మరియు సి.ఎస్.ఇ విభాగం అధ్యాపకులు పాల్గొన్నారు.

# శ్రమదానంతో పరిసరాలు శుభ్రం



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛదానం-పచ్చదానం కార్యక్రమాన్ని గురువారం కొత్తపేట గ్రామ సర్పంచ్ బూసి జయలక్ష్మి, ఉప సర్పంచ్ వీళ్ల మారుతి ఆధ్వర్యంలో చేపట్టారు. అధికారులు, పారిశుధ్య సిబ్బందితో కలిసి స్థానిక కూరగాయల మార్కెట్ నందు చెత్తను ఊడ్చి శ్రమదానం చేశారు. ప్రజలందరూ స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో భాగస్వాములై పరిసరాలను శుభ్రం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వెంకటేశ్వరరావు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678
అతి తక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరు మార్పు, లీగల్ ప్రకటనలకు, మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే
సంప్రదించండి. సెల్ : 9032209779

# కోటిలింగాల మాహా ఘాట్ వద్ద సాసా కార్యక్రమం

-'స్వచ్ఛత-శుభ్రత ప్రజల జీవన విధానం కావాలి'
- ప్రజల భాగస్వామ్యంతో సత్ఫలితాలు
- ఒక రోజు - ఒక గంట
- అందరం కలిసి అనే విధానంలో అడుగులు వేద్దాం
- జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా ప్రతిఒక్కరూ "ఒకరోజు ఒకగంట అందరం కలిసి" ('ఏక్ దిన్ - ఏక్ గంట - ఏక్ సాత్') నినాదాన్ని ఆచరణలో పెట్టి మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి పిలుపునిచ్చారు. గురువారం ఉదయం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో కోటిలింగాల ఘాట్ వద్ద నిర్వహించిన మెగా ఘాట్ క్లీనింగ్ డ్రైవ్‌లో కలెక్టర్ స్వయంగా పాల్గొని చీపురు పట్టి ఘాట్ పరిసరాలను శుభ్రం చేశారు. సిబ్బందితో కలిసి ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజల సహకారం ఎంత ముఖ్యమన్నారు. ఆరోగ్య వంతమైన సమాజాన్ని నిర్మించడానికి వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతకు కూడా ప్రతి ఒక్కరూ ప్రాధాన్యతనివ్వాలని సూచించారు. మన ఇల్లు ఎంత శుభ్రంగా ఉంచుకుంటామో, అదే విధంగా మన చుట్టుపక్కల వాతావరణాన్ని కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ చర్యలతో అనేక వ్యాధులను దూరం పెట్టి డెంగీ, మలేరియా వంటి జబ్బులనుండి రక్షించుకో వచ్చుని, అలాగే నీటి కాలుష్యాన్ని నియంత్రించ వచ్చుని ఆమె పేర్కొన్నారు. స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా అమలు అవుతుందని, సెప్టెంబర్ 17 నుండి ప్రారంభమైన ఈ కార్యక్రమాలు అక్టోబర్ 2న గాంధీజయంతి వరకు కొనసాగుతాయని కలెక్టర్ తెలిపారు. యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రమదానం చేయాలని, తద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన సమాజాన్ని అందజేసే వారమవుతామని పిలుపునిచ్చారు. మహాత్మా గాంధీ కలలుగన్న స్వచ్ఛమైన భారతదేశ నిర్మాణానికి ప్రతిఒక్కరూ పునరంకిత భావంతో కృషి చేయాలని ఈ సందర్భంగా ఆమె ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలువురు శానిటేషన్ సిబ్బందితో మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ పి.వి. రామ లింగేశ్వర్, సెక్రటరీ జి. శైలజ వల్లి, మేనేజర్ ఎండి. అబ్దుల్ మాలిక్‌తో పాటు ఇతర మునిసిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జ్యోతిష్య కళానిధిగా బిరుదును అందుకున్న మామిళ్ళపల్లి అయ్యప్ప...

- అభినందించి శుభాకాంక్షలు తెలియజేసిన పలువురు ప్రముఖులు




**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** రాజమండ్రిలో జరిగిన విశ్వజ్యోతి జ్యోతిష్య విజ్ఞాన సంస్థ వారి ఆధ్వర్యంలో జరిగిన జ్యోతిష్య సమ్మేళనంలో రాష్ట్ర వ్యాప్తంగా అనేకమంది వాస్తు,జ్యోతిష్య పండితులతో సభను నిర్వహిఀంచారు. వాస్తు, జ్యోతిష్య శాస్త్రాలలో ప్రతిభను కనబరచిన పండితుల కుపురస్కారాలతో పాటు బిరుదును ప్రదానం చేశారు. జగ్గంపేట కు చెందిన ప్రముఖపురోహితులు, వాస్తు, జ్యోతిష్యపండితులు, అర్చక, పురోహిత విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అయిన మామిళ్లపల్లి అయ్యప్ప జ్యోతిష్య, వాస్తు శాస్త్రాల పట్ల వారు చేసిన పరిశోధనలను గుర్తించి వారికి "జ్యోతిష్య కళానిధి" అనే బిరుదును,పురస్కారాన్ని కంచి ఆస్థాన సిద్ధాంతి పంచాంగ కర్త శ్రీ ఎల్ ఎస్ సిద్ధాంతి , పుచ్చా శ్రీనివాసరావు, పాలపర్తి శ్రీకాంత్, ఇంద్రకంటి గోపాలకృష్ణ శర్మ,మహీంద్ర వంటి ప్రముఖుల చేతులమీదుగా పురస్కారం ప్రధానం చేసారు. ఈ అవార్డ్ రావడం పట్ల అయ్యప్ప కి జగ్గంపేట ఎమ్మెల్యే టిటిడి బోర్డు సభ్యులు, జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు, నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. తల్లితండ్రులు,జగ్గంపేట పురోహితులు,గురుస్వామి మామిళ్లపల్లి రామకృష్ణ,రాధాదేవి, ధర్మపత్ని మౌనిక, పిల్లలు ఆశ్రిత్, ఐశ్వర్యలతో పాటు రాష్ట్ర అధ్యక్షులు జ్వాలాపురం శ్రీకాంత్,ప్రధాన కార్యదర్శి పోతవర్జుల పురుషోత్తమ శర్మ, అర్చక,పురోహిత విభాగ అధ్యక్షులు కలసపాటి లక్ష్మీ నారాయణ,జగ్గంపేట మండల బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు వేములకొండ జోగారావు,నియోజకవర్గ అధ్యక్షులు భూపాల పట్నం ప్రసాద్,పట్టణ అధ్యక్షులు గురజాపు సోమసుందరం,కార్యదర్శి కూచిమంచి రవి,తదితరులు శుభాకాంక్షలు తెలియచేశారు.

# పిచ్చుకలపాడులో స్వస్థ నారి సశక్త పరివార్ అభియాన్ కార్యక్రమం



ఎటపాక, మేజర్ న్యూస్ : డాక్టర్ దుర్గాప్రసాద్ అధ్యక్షతనలో స్వస్తి నారి సశక్త పరివార అభియాన్ కార్యక్రమాన్ని అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎటపాక మండలం పిచ్చుకలపాడు గ్రామంలో నిర్వహించారు. ఇందులో భాగంగా పిచ్చుకలపాడులో వైద్య శిబిరం నిర్వహించి మహిళలు గర్భిణీలు, బాలింతలకు వైద్య పరీక్షలు చేశారు. ఆరోగ్య భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు ఆరోగ్యంపై పలు సూచనలు ఇచ్చారు. మహిళలు వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆరోగ్యవంతమైన మహిళలతో ఆ కుటుంబం బలమైనదిగా ఎదుగుతుంది అన్నారు. గర్భిణీలు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేసుకోవాలని, వ్యాక్సినేషన్ వేయించుకోవాలని సూచించారు. క్యాన్సర్ వంటి వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. మూడు వారాలకు దగ్గు ఉంటే తప్పకుండా క్షయపరీక్ష చేయించు కోవాలని తెలియజేశారు. క్యాన్సర్ లాంటి వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు.

బిజెపి యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మూడే సతీష్ కుమార్ నాయక్ మాట్లాడుతూ ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు దేశవ్యాప్తంగా ఒక లక్షకు పైగా ఆరోగ్య శిబిరాలు నిర్వహించి స్త్రీలు పిల్లలు మరియు ఆడపిల్లలు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి తగిన చికిత్స చేసేలా తగిన మందులు ఇచ్చేలా వారి ఆరోగ్యంగా ఉండేలా, ఇంట్లో స్త్రీ ఆరోగ్యంగా ఉంటేనే ఇల్లంతా సుఖశాంతులతో ఆరోగ్యంగా ఉంటుందని ఉద్దేశంతో స్వస్థనారి సశక్త పరివార్ అభియాన్ కార్యక్రమం ప్రారంభిం చారని వారు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పిచ్చుకలపాడు సర్పంచ్ బాదావత్ రాంబాబు, మాజీ సర్పంచ్ బానోతు అర్జి, మాజీ ఎంపీటీసీ మాలోత్ శంకర్, నూప కొరయ్య, మరియు హెచ్.వి.సత్యవాణి, ఎంఎల్ హెచ్‌పిలు, ఆరోగ్య సిబ్బంది హెల్త్ అసిటెంట్, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## మహోన్నత వ్యక్తి పండిట్ దీన దయాల్ ఉపాధ్యాయ



కాకినాడ, మేజర్ న్యూస్ : 1916 సెప్టెంబర్ 25న జన్మించిన పండిట్ దీన దయాల్ ఉపాధ్యాయ సమగ్ర మానవతావాద సిద్ధాంత ప్రతిపాదనకు, హిందుత్వ పునర్జీవనం యొక్క ఆదర్శాలను వ్యాప్తి చేయడానికి విశేష కృషి చేసిన మహోన్నత వ్యక్తి అని ఆధ్యాత్మికవేత్త రవిశంకర్ పట్నాయక్ పేర్కొన్నారు. రమణయ్యపేట లో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో పండిట్ దీన దయాల్ ఉపాధ్యాయ జయంతి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనం నుంచి దేశం, ధర్మం, సనాతన ధర్మ పరిరక్షణ, దేశ ప్రజల ఐక్యత కోసం అహర్నిశలు పనిచేసిన గొప్ప వ్యక్తి దీన దయాల్ అని అన్నారు. సమాజంలో చిట్ట చివరి వ్యక్తికి కూడా స్వాతంత్ర ఫలాలు అందాలని అందుకోసం నిరంతరం తపించిన వ్యక్తి దీన దయాల్ ఉపాధ్యాయ అని పట్నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, ప్రసాద్ నాయుడు, రాజా, బుద్ధరాజు సత్యనారాయణరాజు, శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆరోగ్యంపట్ల జాగ్రత్తలు పాటించాలి

- వైద్యాధికారి హైమ శ్రీ



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ఆరోగ్యం పట్ల మహిళలు జాగ్రత్తలు పాటించాలని పీహెచ్సీ వైద్యాధికారి హైమ శ్రీ అన్నారు. గురువారం వసంతవాడ గ్రామంలో ప్రభుత్వం మహిళల ఆరోగ్య సంరక్షణ కొరకు ఏర్పాటు చేసిన స్వస్థ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. పలువురు మహిళలు, బాలింతలు, గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కొంతమంది మహిళలకు సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంట్లో మహిళలు ఆరోగ్యంగా ఉంటే ఆ ఇంట్లో ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. మహిళలు మహిళల ఆరోగ్య సమస్యలు రక్తపోటు, మధుమేహం వంటి వాటికి వైద్య పరీక్షలు నిర్వహించి, రొమ్ము, నోటి, గర్భాశయ కాన్సర్ వంటి వాటికి స్క్రీనింగ్, మానసిక వ్యాధులకు కౌన్సిలింగ్ క్షయ వ్యాధులకు పరీక్షలు, చికిత్స, వయోవృద్ధులు కిషోర బాలికలకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందించారు. ముఖ్యంగా మహిళలకు పోషకాహారం గురించి అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాదిరాజు రామకృష్ణంరాజు, సొసైటీ అధ్యక్షులు దండు రాంబాబు, బైర్రాజు బంగారు రాజు, పీహెచ్సీ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ అరుణకుమారి, సూపర్వైజర్ విజయ భాను, ఏఎన్ఎం దేవి, వైద్య సిబ్బంది శాంతిప్రియ, దేవి పాల్గొన్నారు.

## కూనవరం ఫార్మసీ ఆఫీసర్‌కు ఘన సన్మానం



కూనవరం, మేజర్ న్యూస్ : కోతంలగంట్ట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో గురువారం ప్రపంచ ఫార్మసీ దినోత్సవం సందర్బంగా ఫార్మసీ ఆఫీసర్ తుష్టి జోగారావును వైద్యాధికారులు, వైద్య సిబ్బంది శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. మహేష్ బాబు మాట్లాడుతూ వైద్య రంగంలో ఫార్మసీ కీలకమైందని ఆ భాధ్యత లు నిర్వర్తించే ఫార్మసీ ఆఫీసర్ ల సేవలు ఎంతో ముఖ్యమన్నారు. ప్రపంచ ఫార్మసిస్ట్ డే రోజున మన ఫార్మసీ ఆఫీసర్ జోగారావును సన్మానించుకోవడం అభినదనీయమన్నారు. అనంతరం కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా. తేజ, హెడ్ నర్స్ బొజ్జి, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి, సిబ్బంది దుర్గమ్మ, రాజమణి, దేవి ప్రసన్న, రమేష్, రవితేజ, అఖిల్, బాపిరాజు , దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వ హిందూ పరిషత్ కాకినాడ జిల్లా అధ్వర్యంలో హైందవ శంఖారావ సభ సంకల్ప ప్రతిజ్ఞ



**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక గాంధీనగర్ వెంకటేశ్వరస్వామి దేవాలయం ప్రక్కన గల ఒలేటివారి వీధిలో జరిగిన కాకినాడ జిల్లా సమావేశంలో మరియు హైందవ శంఖారావం సభ డిక్లరేషన్ మరియు హైందవ శఖారావం సంకల్ప ప్రతిజ్ఞ హిందూ బంధువులందరి చేత చేయించడం జరిగిందని కాకినాడ జిల్లా అధ్యక్షులు రాజమహంతి రవిశంకర్ పట్నాయక్ అన్నారు. శంకర, రామానుజ, మధ్య ఆచార్య వంటి పూజ్య ధర్మాచార్యులు అందించిన సనాతన ధార్మిక మార్గంలో అందరం కలసి మెలసి నడుస్తామని, హిందూ సమాజంలో హిందూ దేవాలయాలలో హిందూ ధర్మంపై ఏవిధమైన దాడులు జరిగినా తక్షణం ప్రతిస్పందిస్తూ వుంటామని, హిందూ దేవాలయ రక్షణ, స్వయం ప్రతిపత్తి కోసం జరుగుతున్న జాతీయ మహోద్యమంలో భాగస్వాములవుతామని, చినజీయర్ స్వామివారు చేయించిన ప్రతిజ్ఞను పట్నాయక్ అందరిచేతా చేయించారు. ప్రస్తుతం రాష్ట్రమంతటా ఈ ప్రతిజ్ఞ చేసే కార్యక్రమాలు దేవాలయాలలో జరుగుతున్నాయన్నారు. రాబోయే కార్యక్రమ వివరాలు ఆర్.ఎస్.ఎస్. శతజయంతి వుత్సవాలు గణవేషతో విజయదశమి నాడు పథ సంచలనంలో అందరూ పాల్గొనడం, విస్తృతంగా సభ్యులకు అవగాహన, రామాయణం పరీక్షలు స్కూళ్ళలో నిర్వహించడం, భగవద్గీత కంఠస్థం పోటీలు నిర్వహించడం, దుర్గాష్టమి కార్యక్రమాలు గురించి చర్చించారు. ప్రాంత దర్మాచార్య సంపర్క్ బిక్కిన రాజు మార్గదర్శనం చేశారు. విభాగ్ కార్యదర్శి గోవిందు కార్యక్రమాల గురించి వివరిస్తూ కార్యకర్తలను నూతన భాద్యతలలో నియుక్తి చేయవలసిన అవసరం వుందన్నారు. సంస్కృత ప్రచార ప్రముఖ్ చల్లా శ్రీకృష్ణవాణి మాట్లాడుతూ భగవద్గీత పోటీలు 2వ అధ్యాయములో నవంబర్ నెల నుండి వుంటాయని పాఠశాల, కళాశాలల విద్యార్ధినీ విద్యార్థులు, మహిళలు, పురుషులు కూడా పాల్గొనవచ్చన్నారు. కార్యక్రమములో గరిమెళ్ళ అన్నపూర్ణయ్య శర్మ, కోశాధ్యక్షులు గుండోజు ఉదయభానోజీరావు, బచ్చు మహాలక్ష్మి, బర్ల శ్రీను, రెడ్డం రాజా, పి.దుర్గాభవాని, జి.సత్యశ్రీదేవి, ఈ.దేవి, రవిప్రసాద్, మురళీకృష్ణ, చేతన్ శర్మ, సుబ్రహ్మణ్యం, కోటేశ్వర రెడ్డి, సి.హెచ్.పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్న నిత్య అన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమలగా, కోరిన కోర్కెలు తీర్చే దైవంగా విరాజిల్లుతున్న వాడపల్లి వెంకటేశ్వర స్వామి నిత్య అన్నదాన పథకానికి గురువారం ముమ్మిడివరంకు చెందిన బాలాజీ కాన్వెంట్ వారు, పరసరాముని వెంకట సీతారామశాస్త్రి, సుజాత దంపతులు, వారి కుటుంబ సభ్యులు రూ.1,00,116లు విరాళంగా సమర్పించారు. వీరికి ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. దాతలకు ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు స్వామి వారి చిత్రపటం అందించారు.

## గానగంధర్వుడు బాలుకి నివాళులు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** సంగీత ప్రపంచానికి మకుటము లేని మహారాజు గానగంధర్వులు దివంగత ఎస్పీ బాలసుబ్రమణ్యం చేసిన సేవలు మరువలేనివని కాకినాడ సినీ ఆర్కెస్ట్రా కళాకారుల సంక్షేమ సంఘం పేర్కొంది. శ్రీపతి పండితారాధ్యుల బాలసుబ్రమణ్యం ఐదవ వర్ధంతి సందర్భంగా కాకినాడ సూర్య కళామందిర్ వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలవేసి కళాకారులంతా ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సినీ రంగంలో ఎంతోమంది కళాకారులను తీర్చిదిద్దిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ఆయన స్ఫూర్తితోనే ఎంతోమంది ఆర్కెస్ట్రా కళాకారులు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పేరుగాంచి ఉపాధి పొందుతున్నారని సంఘం కళాకారులు తెలిపారు. కాకినాడ సినీ ఆర్కెస్ట్రా కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు జె.తిరుమలరావు, కార్యదర్శి ఎస్.శ్రీను, కోశాధికారి జే.సాల్మన్ రాజ్, కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## యోగా వల్ల అనేక శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ప్రయోజనాలు - డా.అడ్డాల



**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక జె.కె. ఫిట్‌నెస్ జిమ్‌లో జాతీయ యోగా ఫిట్ డే సందర్భంగా కాకినాడ ఐడిఎ అధ్వర్యాన యోగా శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాకినాడ ఐడిఏ కార్యదర్శి డా. అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ " సెప్టెంబర్ 25న యోగాఫిట్ అనే సంస్థ ప్రారంభించిన రోజు. ఈ రోజు యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడాన్ని మరియు యోగా యొక్క ప్రయోజనాలను ప్రపంచవ్యాప్తంగా ప్రోత్సహించడం దీని లక్ష్యం" అని అన్నారు. యోగా వల్ల అనేక శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ప్రయోజనాలు ఉన్నాయనీ, యోగాసనాలు కండరాలను బలోపేతం చేసి, వాటి సౌలభ్యాన్ని పెంచుతాయని అన్నారు. పవనముక్తాసనం, భుజంగాసనం వంటి కొన్ని ఆసనాలు జీర్ణవ్యవస్థను మెరుగుపరచి, గ్యాస్, అసిడిటీ వంటి సమస్యలను తగ్గిస్తాయనీ, శరీరంలో రక్తప్రసరణ సజావుగా జరిగి, గుండె జబ్బుల ప్రమాదం తగ్గుతుందని, కొన్ని యోగాసనాలు బరువు తగ్గడానికి సహాయం చేస్తాయని. ముఖ్యంగా కొవ్వును తగ్గించి, శరీరాన్ని ఒక ఆకృతిలోకి తీసుకొస్తాయని, అలాగే యోగా చేయడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయని, వెన్నెముకకు బలాన్నిచ్చి, వెన్నునొప్పి, మెడనొప్పి వంటి సమస్యలను తగ్గిస్తాయని, రోగనిరోధక శక్తిని పెంచి తద్వారా జలుబు, అలర్జీలు వంటి ఇన్ఫెక్షన్లు రాకుండా సహాయపడుతుందని అన్నారు. యోగాలో ఉండే ప్రాణాయామం (శ్వాస వ్యాయామాలు) మరియు ధ్యానం మనస్సును ప్రశాంతంగా ఉంచుతాయనీ, ఒత్తిడి, ఆందోళనలను తగ్గిస్తాయని, క్రమం తప్పకుండా యోగా చేయడం వల్ల జ్ఞాపకశక్తి మరియు ఏకాగ్రత మెరుగుపడతాయి, ఇది విద్యార్థులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఐడిఏ సభ్యులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయిలో కాకినాడ బార్ అసోసియేషన్‌కు గుర్తింపు తేవాలి



కాకినాడ, మేజర్ న్యూస్ : జాతీయస్థాయిలో కాకినాడ బార్ అసోసియేషన్‌కు గుర్తింపు తేవాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏలూరు సుబ్రహ్మణ్యం న్యాయవాద క్రికెట్ క్రీడాకారులను కోరారు. నవ్యాంధ్ర అడ్వకేట్ క్రికెట్ అసోసియేషన్ (ఎన్ఏఏసిఏ) ఆధ్వర్యంలో ఈనెల 27 నుంచి ఢిల్లీలో జరిగే ఆల్ ఇండియా అడ్వకేట్స్ 20–20 క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొనే ఆంధ్రప్రదేశ్ జట్టు కెప్టెన్‌గా కాకినాడ బార్ అసోసియేషన్ న్యాయవాది దొంతుమళ్ల అశోక్ కుమార్, మరో న్యాయవాది గింజల చక్రవర్తికి జట్టులో చోటు దక్కింది. వీరిద్దరిని గురువారం బార్ అసోసియేషన్ భవన్‌లో సత్కరించారు. ఢిల్లీలో జరగబోయే టి20 క్రికెట్ టోర్నమెంట్లో న్యాయవాదులు ఇద్దరు తమ సత్తాను చాటి కాకినాడకు మంచి పేరు తేవాలని అధ్యక్షుడు ఏలూరు సుబ్రహ్మణ్యం కోరారు. ఈ సందర్భంగా స్టేట్ బార్ కౌన్సిల్ మెంబర్ నరహరిశెట్టి రవికృష్ణ, అసోసియేషన్ కార్యదర్శి చెక్కపల్లి చంటి, కమిటీ సభ్యులు, పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు అభినందించినవారిలో ఉన్నారు.

## స్ఫూర్తిగా నిలుస్తున్న సానా సతీష్ బాబు ఫౌండేషన్ సేవలు

**– డీఎస్సీ విజేతలుగా నిలిచిన 16 మంది విద్యార్థులు**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** సానా సతీష్‌బాబు ఫౌండేషన్ సేవలు ఎందరికో ఉపయోగకరంగా వుంటూ పలువురికి స్ఫూర్తిగా నిలుస్తున్నాయి. డీఎస్సీ కోసం అనేకమంది విద్యార్థులకు జిల్లా లైబ్రరీ ద్వారా విలువైన పుస్తకాలు, ఇతర వనరులను ఫౌండేషన్ అందించింది. ఆ విద్యార్థులలో 16 మంది ఏపీ డీఎస్సీలో విజయాన్ని సాధించారు. ఈ ఫలితాలు వారి కృషికే కాకుండా, సమయానుకూల మార్గదర్శకత్వం మరియు సహాయానికి కూడా ప్రతిబింబంగా నిలిచాయి. ఫౌండేషన్ వ్యవస్థాపకుడిగా, కాకినాడ ప్రజల కోసం ఫౌండేషన్ చేస్తున్న సేవలు తనకెంతో స్ఫూర్తినిస్తున్నాయని, మా ఛైర్మన్ తలాటం హరీష్ నాయకత్వం లో, కాకినాడ జిల్లా లైబ్రరీ ద్వారా అనేకమంది విద్యార్థులకు విలువైన పుస్తకాలు మరియు ఇతర వనరులను అందించగలిగామని, ఆ విద్యార్థులలో 16 మంది అమరావతిలో నియామక పత్రాలు పొందిన సందర్భంగా తన వద్దకు వచ్చి కృతజ్ఞతలు చెప్పిన సంఘటన చాలా సంతోషంగా అనిపించిందని సానా సతీష్‌బాబు ఆనందం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న సీఎం చంద్రబాబుకు, అత్యంత పారదర్శకంగా నియామక ప్రక్రియను పూర్తిచేసిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. డీఎస్సీ అంటే కూటమి ప్రభుత్వంలోనే సాధ్యం అన్నారు. డీఎస్సీ విజేతల ందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## ఏజెన్సీ మండలాల్లో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



రంపచోడవరం, మేజర్ న్యూస్ : ఏజెన్సీ మండలాల్లో ఈనెల 26వ తేదీ శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని, విద్యుత్ వినియోగదారులు సహకరించాల్సిందిగా రంపచోడవరం ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి.గాబ్రియేల్ విజ్ఞప్తి చేసారు. రంపచోడవరం 220/33 కెవి సబ్ స్టేషన్‌లో అత్యవసర మరమ్మతు పనులు నిమిత్తం శుక్రవారం ఉదయం 9.00 గంటలు నుండి మధ్యాహ్నం 1.00 వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తారన్నారు. ఈ కారణం చేత ఏజెన్సీ ప్రాంతంలో రంపచోడవరం మండలం, మారేడుమిల్లి మండలం, గంగవరం మండలం, అడ్డతీగల మండలం, వై. రామవరం మండలం, రాజవొమ్మంగి మండలాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. విద్యుత్ సరఫరా పునరుద్ధరించే వరకు వినియోగదారులు సహకరించవలసిందిగా విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గాబ్రియేల్ కోరారు.

# మొదటి ఆటతోనే సూపర్ హిట్ టాక్ కైవసం చేసుకొన్న ఓజి

**– ప్రపంచవ్యాప్తంగా ఓజి బాక్సాఫీస్ హిట్‌తో దసరా, దీపావళి పండుగ**
**– జన సైనికుడు సలాది శ్రీనివాస్ బాబు ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో థియేటర్ల వద్ద కేక్ కటింగ్, దీపావళి కాంతులు**
**– 24 అడుగుల పవన్ భారీ కటౌట్‌కు సలాది పాలాభిషేకం**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** డిప్యూటీ సీఎం పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన గ్యాంగ్ స్టార్ మూవీ ఓజి చిత్రం విడుదల సందర్భంగా స్థానిక వాకలపూడి సూర్య ఐమాక్స్ థియేటర్ వద్ద జనసేన లీడర్ హైకోర్టు న్యాయవాది పవర్ స్టార్ వీరాభిమాని సలాది శ్రీనివాస్ బాబు ఆధ్వర్యంలో సలాది ఫ్రెండ్ సర్కిల్ థియేటర్ వద్ద ఘనంగా భారీ కేక్ కట్ చేశారు. సలాది శ్రీనివాస్ పిల్లలకు కేక్ తినిపించి, 24 అడుగుల భారీ కటౌట్‌కు పాలాభిషేకం చేసి, ఓజి చిత్రం ఘన విజయం అయిన సందర్భంగా మిఠాయిలు పంచి, పిల్లలకు తినిపించి, దీపావళి కాంతులతో దసరా సంబరాలు జరుపుకున్నారు.మీడియాతో మాట్లాడుతూ చరిత్రలో తెలియనటువంటి ఎన్నో విషయాలను మా డిప్యూటీ సీఎం పవనన్న తెరపై చూపించడం ఎంత ఆనందంగా ఉందన్నారు. సనాతన ధర్మం కోసం పోరాడిన తెలుగు వీరుడు కథతో మొన్న హిస్టారికల్ మూవీ హరిహర వీరమల్లు చూపించడం జరిగిందని, మళ్లీ మరొక కొత్త కోణంలో గ్యాంగ్ స్టార్ గా బాంబేను గజగజలాడించి అన్యాయాన్ని చీల్చి చండాడే వీరుడిగా తెలుగువాడి సత్తాని ఓజి చిత్రం ద్వారా చూపించి మరొకసారి తన సత్తా చాటి ప్రపంచవ్యాప్తంగా తాను స్థాపించిన జనసేన పార్టీని విశ్వవ్యాప్తంగా తెలిసేటట్లు చూపించడం జరిగిందన్నారు. ఈ చిత్రం పవన్ కళ్యాణ్ నట విశ్వరూపానికి ఒక నిదర్శనమని ఆయన స్టామినా ఏంటో అటు రాజకీయాల్లో ఇటు చిత్ర రంగంలో తెలియపరిచారని అన్నారు. దీపావళి ముందే వచ్చినట్లుగా పండగ హిట్ కొట్టడంతో, ఆయన అభిమానిగా ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని, ఈ విజయోత్సవాన్ని ప్రపంచం అంతాఆనందంగా ఒక పండగ వాతావరణం తలపించేటట్లుగా జరుపుతున్నామన్నారు.

# ఇండియా స్కిల్స్ - ఆంధ్రప్రదేశ్ 2025



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** తూర్పు గోదావరి జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి వి.డి.జి. మురళి యువతకు పిలుపునిస్తూ, "ఇండియా స్కిల్స్ కాంపిటీషన్ - 2025" లో తమ ప్రతిభను ప్రదర్శించడానికి ఆసక్తి గల విద్యార్థులు మరియు యువతీ యువకులు తప్పనిసరిగా 30.09.2025 లోగా రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని" జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి జీ వి డి మురళి గురువారం ఒక ప్రకటన లో తెలియ చేశారు. ఈ పోటీలు యువత లోని సృజనాత్మకత, నైపుణ్యం, మరియు ఆవిష్కరణ శక్తిని వెలికితీసే అద్భుత వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు.

ఈ పోటీలకు ట్రేడ్‌ను బట్టి 16 నుండి 25 సంవత్సరాల మధ్య వయస్సు గల యువతీ యువకులు అర్హులు. పారిశ్రామిక అవసరాలను దృష్టిలో ఉంచుకొని గుర్తించిన 63 ప్రాధాన్య రంగాలలో ప్రతిభను ప్రదర్శించే అవకాశాన్ని ఈ పోటీ కల్పిస్తుందన్నారు. ఎంపికైన యువత జిల్లా, జోన్, రాష్ట్ర, ప్రాంతీయ, జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిల వరకు ముందుకు వెళ్ళి తమ ప్రతిభను చాటుకునే అవకాశం పొందుతారనీ ఈ సందర్భంలో జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి వి.డి.జి. మురళి వివరాలు తెలియ చేస్తూ, యువతలో నైపుణ్య అభివృద్ధి, వృత్తి విద్య మరియు శిక్షణల కోసం కృషి చేస్తున్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, మేరా యువ భారత్ కార్యకర్తలు, ఐటీఐ కాలేజీలు, డిప్లొమా/పాలిటెక్నిక్ కాలేజీలు, డిగ్రీ కాలేజీలు మరియు వృత్తి విద్య శిక్షణ సంస్థల యాజమాన్యాలు తమ ఆధ్వర్యంలోని యువతను ఇండియా స్కిల్స్ కాంపిటీషన్–2025లో భాగస్వామ్యం చేయించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

పోటీ జరిగే ట్రేడ్‌ల వివరాలు, వయోపరిమితి మరియు రిజిస్ట్రేషన్ లింక్ https://www.skillindiadigital. gov.in/ account /register? return UrlR% 2Findia-skillం–2025 వివరాలతో కూడిన బ్రోచర్‌ను జతపరచడమైనది.

# తులసిపాకలో ఘనంగా స్వస్త్ నారీ శ్వాసక్తి పరివార్ అభియాన్





చింతూరు, మేజర్ న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలంలోని తులసిపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం స్వస్త్ నారీ శ్వాసక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్.ఉదయ్ కుమార్ రెడ్డి, డాక్టర్ వి.నిఖిల్, డాక్టర్ అభిజ్ఞ, బీజేపీ మండల కన్వీనర్ లక్ష్మణ్, బీజేపీ మండల సెక్రటరీ సుప్రియ, ఐసిడిఎస్ సూపర్వైజర్ సత్యవతి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ స్త్రీల ఆరోగ్యం బాగుంటే ఆ కుటుంబం బలంగా ఉంటుంది అని అన్నారు. అందుకే కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో రాష్ట్రవ్యాప్తంగా ఈ ఆరోగ్య శిబిరాలు జరుగుతున్నాయి అని వివరించారు. గర్భిణీ స్త్రీలకు ముందుగా రిజిస్ట్రేషన్ చేసి, హీమోగ్లోబిన్ పరీక్షలు, బ్రెస్ట్ క్యాన్సర్, ఓరల్ క్యాన్సర్, డయాబెటీస్, హైపర్‌టెన్షన్, సికిల్ సెల్ అనీమియా, టిబి, కంటి పరీక్షలు, పిల్లలకు టీకాలు, రొటీన్ చెకప్‌లు, రక్తదానం కార్యక్రమం వంటి అనేక సేవలు అందించబడ్డాయి.

పోషకాహారం, జీవనశైలి, ఆరోగ్య జాగ్రత్తలపై రోగులకు పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ క్యాంపులో ఓపి పేషెంట్లు 131 పరీక్షలు చేయించుకోగా అందులో పురుషులు 19 మంది, మహిళలు19 మంది, ఏఎన్‌సి కేసులు 77, హైపర్ టెన్షన్ 11 కేసులు, డయాబెటిస్ 9 కేసులు, ఫీవర్ కేసులో 60, జనరల్ ఓపి 22 మందిని, పిఎంజెఈవై 5 మందిని, ల్యాబ్ పరీక్షలు 101 మందికి టెస్టులు నిర్వహించారు. ఈ క్యాంపులో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఉదయ్ కుమార్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్ వి.నిఖిల్, మోతుగూడెం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అభిజ్ఞ, కే.గంగరాజు రోగులకు పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర సాధనే లక్ష్యం

**– ఎంపిడిఓ కె.వి.సూర్యనారాయణ**




**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** స్వచ్ఛ ఆంధ్ర సాధనే లక్ష్యమని నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం శ్రమదాన కార్యక్రమాలతో పాటు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పెద్దాపురం ఎంపిడిఓ కె.వి.సూర్యనారాయణ అన్నారు. గురువారం మండలంలోని చదలాడ గ్రామంలో ఏక్ దిన్, ఏక్ గంటా, ఏక్ సాథ్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎంపిడిఓ కె.వి.సూర్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ పరిశుభ్రత కార్యక్రమం విధిగా నిర్వహించడంతో పాటు స్వచ్ఛత హీ సేవ 2025 ప్రచారంలో భాగంగా పౌరులను తమ పరిసరాలను శుభ్రపరచడానికి మరియు పరిశుభ్ర సాంస్కృతిని ప్రోత్సహించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఈ కార్యక్రమం ప్రవేశపెట్టాయని, దీనిలో భాగంగా క్లీన్‌లినెస్, డ్రైవ్ బహిరంగ ప్రదేశలలో, స్థానిక పరిశుభ్రత వంటి కార్యక్రమాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని ఎంపిడిఓ తెలిపారు. దీనికి ముందుగా స్వచ్ఛత హీ ప్రతిజ్ఞ నిర్వహించి, అనంతరం ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటి ఎంపిడిఓ జి.శేఖర్‌రెడ్డి, కూటమి నాయకులు, పంచాయతీ సెక్రటరీ దత్తు, పంచాయతీ సిబ్బంది, పాల్గొన్నారు. అనంతరం ప్రజలకు స్వచ్ఛత హీ కార్యక్రమంపై అవగాహన కల్పించారు.

## వికాస ఆధ్వర్యంలో సెప్టెంబర్ 27న జాబ్ మేళా

**– కలెక్టర్ కీర్తి చేకూరి**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** జిల్లా యువతకు ఉపాధి అవకాశాలను అందించడానికి, "వికాస" ఆధ్వర్యంలో సెప్టెంబర్ 27వ తేదీ (శనివారం) ఉదయం 9.30 గంటలకు రాజమహేంద్రవరం కలెక్టరేట్ సమీపంలోని లివికాస కార్యాలయం (బొమ్మూరు హార్లిక్స్ ఫ్యాక్టరీ ఎదురుగా)లిలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉద్యోగ మేళాలో ఎస్ఎస్‌సి, ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, డిప్లొమా, బీటెక్ ఉత్తీర్ణులైన 35 ఏళ్ల లోపు అభ్యర్థులు ఇంటర్వ్యూలలో పాల్గొనవచ్చని చెప్పారు. ఎంపికైన వారికి నెలకు రూ.10,000/– నుండి రూ.24,000/– వరకు వేతనంతో పాటు ఇన్సెంటివ్స్, భోజనం, వసతి, రవాణా సదుపాయాలు ఆయా సంస్థల ప్రకారం కల్పించబడతాయి. ఆసక్తిగల అభ్యర్థులు అసలు సర్టిఫికెట్లు మరియు జెరాక్స్ కాపీలు తీసుకొని తప్పనిసరిగా హాజరుకావాలని వికాస ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ కే. లచ్చా రావు సూచించారు. మరిన్ని వివరాల కోసం: ఫోన్ నెంబర్ 7660823903 లేదా www.vikasajobs.com సంప్రదించాలని కోరారు

## జిల్లా కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన జాయింట్ కలెక్టర్ వై. మేఘ స్వరూప్



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ వై. మేఘ స్వరూప్ గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరిని కలెక్టర్ ఛాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. బాధ్యతలు స్వీకరించిన తరువాత తొలిసారి జిల్లా కలెక్టర్‌ను కలిసిన జాయింట్ కలెక్టర్ ఈ సందర్భంగా ఇరువురి మధ్య పలు అభివృద్ధి అంశాలపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా అన్ని శాఖలతో సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వం నిర్దేశించిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కలెక్టర్ డాక్టర్ కీర్తి చేకూరి సూచించారు. ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలని పేర్కొన్నారు.

# ఐటిడిఏలు పనితీరుపై అసంతృప్తి





**– అసెంబ్లీలో గళమెత్తిన మిరియాల శిరీష దేవి**

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో గిరిజనుల అభివృద్ధి కోసం సుమారు నాలుగున్నర దశాబ్దాల క్రితం ఏర్పాటు చేసిన ఐటీడీఏలు పనితీరు ఏమాత్రం సంతృప్తికరంగా లేదని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి ఆవేదన వ్యక్తం చేశారు. నిబంధనలు ప్రకారం ఐటిడిఏ పాలకవర్గ సమావేశాలు సకాల లో నిర్వహించకపోవడంతో పాటు ఐటీడీఏలో పనిచేసే కొంతమంది ఉద్యోగులు దశాబ్దాల పాటు ఒకే చోట పని చేస్తూ గిరిజన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సక్రమంగా అమలు చేయడం లేదని శాసనసభలో స్పీకర్ దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్రంలో చాలా ఐటిడిఏలు పరిధిలో పరిస్థితులు అద్వానంగా ఉన్నట్లు తోటి శాసనసభ్యులు తమ దృష్టికి తీసుకువచ్చినట్లు ఎమ్మెల్యే శిరీష దేవి పేర్కొన్నారు. ఐటీడీఏ ప్రాంతాల్లో పరిస్థితులు మెరుగుపరచకపోతే కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతుందని ఆమె అన్నారు. ఐటిడిఏలో పరిపాలన పరమైన ప్రక్షాళన చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే శిరీష దేవి సూచించారు. గిరిజనాభివృద్ధి కోసం రాష్ట్రంలో ఉన్న ఐటీడీఏలన్ని సొసైటీల చట్టం కింద ఏర్పాటైనవేనా? సొసైటీల చట్టం ప్రకారం ఎప్పటికప్పుడు అవి రెన్యువల్ అవుతున్నాయా? వాటికి ఏటా ఆడిట్ జరుగుతోందా? గత ఆరు సంవత్సరాలుగా జరిగిన ఆడిట్ రిపోర్టుల వివరాలు తెలుపగలరు. ఐటీడీఏ సొసైటీలకు జిల్లా కలెక్టర్లు ఛైర్మన్లుగా ఉన్నారా? వైసీపీ ప్రభుత్వం చేసిన అనాలోచిత జిల్లాల విభజన ప్రభావంతో మారిన ఆయా జిల్లాల పరిధితో అన్ని ఐటీడీఏలకు కొత్త జిల్లాల కలెక్టర్లను ఛైర్మన్లుగా చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఏమైనా జారీ చేసిందా? సొసైటీల చట్టం ప్రకారమైనా కొత్త జిల్లాల కలెక్టర్‌లను చైర్మన్లుగా మార్చుతూ బైలాను సవరించారా? నిబంధనల ప్రకారం ఏ ఏ ఐటీడీఏలలో గత ఆరు సంవత్సరాలు గా (2019 నుంచి 2025 వరకు) ఎప్పుడెప్పుడు వార్షిక సమావేశాలు ఎవరి అధ్యక్షతన నిర్వహించారు? రంపచోడవరం ఐటీడీఏ, ఇతర ఐటీడీఏ లకు ఎన్ని సంవత్సరాలుగా సమావేశాల్ని నిర్వహించలేదు? త్రైమాసిక సమావేశాలే కాకపోయినా కనీసం వార్షిక సమావేశాలు సక్రమంగా నిర్వహించక పోవడానికి కారణాలు తెలుపగలరు. సొసైటీల చట్ట నిబంధనల ప్రకారం 15 నెలలకు పైగా ఎటువంటి సమావేశాలు జరగని ఐటీడీఏ సొసైటీలకు చట్టబద్ధత లేదు కదా? ఇకనైనా మన ప్రభుత్వంలో ఐటీడీఏలను చట్ట ప్రకారం పునరుద్ధరించి, పునర్జీవం కల్పిస్తారని కోరుకుంటున్నాను అని ఐటిడిఏలకు సంబంధించి అసెంబ్లీలో మిరియాల శిరీష దేవి అడిగారు.

## అన్ని దానాల కన్నా అన్నదానమే మిన్న

**– మాజీ ఎ.ఏం. సి.చైర్మన్ కర్రి వెంకట్రాజు**
**– భవాని భక్తులకు కర్రి సత్యనారాయణ నివాసంలో ప్రతిరోజు మహా అన్నసంతర్పణ**
**– 12 సంవత్సరాలుగా నవరాత్రుల్లో వందలాది భవాని భక్తులతో కళకళలాడుతున్న కర్రి వారి నివాసం**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** అన్ని దానాల కన్నా అన్నదానమే మిన్న అని కాకినాడ రూరల్ మాజీ ఏఎంసీ చైర్మన్ కర్రి వెంకట్రాజు అన్నారు. స్థానిక తిమ్మాపురం గ్రామంలో దేవి శరన్నవరాత్రులు పురస్కరించుకొని స్వర్గీయ కర్రి సత్యనారాయణ వారి నివాసం వద్ద వారి కుమారుడు టిడిపి సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ (ఏఎంసీ)కర్రి వెంకట్రాజు ఆధ్వర్యంలో భవానీ భక్తులకు ఈనెల సెప్టెంబర్ 22 సోమవారం నుండి అక్టోబర్ 2 గురువారం విజయదశమి వరకు నిత్యం ఉదయం 12 గంటల నుండి వందలాది మంది భవానీలకు అన్నసంతర్పణ ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా కేఎస్ఎన్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ దివంగత నేత కర్రి సత్యనారాయణ ఏర్పాటు చేసిన భవానీ భక్తులకు అన్నదానం నేటి వరకు వారి కుమారుడు 12 సంవత్సరాలుగా కొనసాగిస్తున్నారని అన్నారు. ఈ అన్నసంతర్పణ కార్యక్రమంలో కేఎస్ఎన్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు జవ్వాది రాంబాబు, ఆకుల వెంకటరమణ, తలాటం సత్యనారాయణ, జవ్వాది వీరబాబు, మోటుపల్లి బుజ్జి భవాని, యేసు సోమేశ్వరరావు, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు సాయిబాబా, మల్లెపాముల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## బస్సు ప్రమాదంలో మరణించిన సత్యనారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించిన శేషారావు



**పెరవలి, మేజర్ న్యూస్ :** తీపర్రు గ్రామంలో ఆర్టీసీ బస్సు అదుపుతప్పి ఇంట్లోకి దూసుకెళ్ళిన ఘటనలో గాయపడి తణుకు ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన పెరవలి మండలం కడింపాడు గ్రామానికి చెందిన సలాది సత్యనారాయణ కుటుంబ సభ్యులను సెప్టెంబర్ 24వ తేదీ బుధవారం నిడదవోలు మాజీ శాసనసభ్యులు తెదేపా ఇంచార్జ్ ఆంధ్ర ప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను ప్రమాద వివరాలు అడిగి తెలుసుకున్నారు. సౌమ్యుడు తన పని తాను చేసుకునే సలాది సత్యనారాయణ మృతి బాధాకరమని వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సలాది సత్యనారాయణ కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని బూరుగుపల్లి శేషారావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెదేపా నాయకులు పెరవలి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చైర్మన్ వెంకటరాజును కలిసిన టీడీపీ తెలుగు యువత



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుపతిగా ప్రసిద్ధి గాంచిన వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి దేవస్థానం చైర్మన్‌గా నియమితులైన ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్)ని కొత్తపేట నియోజకవర్గ టీడీపీ యువత గురువారం మర్యాదపూర్వకంగా కలిసి దుస్సాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా యువత మాట్లాడుతూ రాబోయే రోజుల్లో దేవస్థానం మరింత అభివృద్ధి సాధించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ దేవస్థాన చైర్మన్ పదవికి రాష్ట్రంలో ఎంతోమంది పోటీ పడిన నియోజకవర్గానికి తీసుకురావడంలో అహర్నిశలు కృషి చేసిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పేరవరం నీటి సంఘం అధ్యక్షులు జుజవరపు హరిబాబు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు భావన శ్రీను, ప్రధాన కార్యదర్శి కముజు వరప్రసాద్, మండల తెలుగు యువత అధ్యక్షుడు వెత్స అనిల్ కుమార్, రావులపాలెం మండల తెలుగు యువత అధ్యక్షుడు పుల్లగం వేణు శేఖర్ రెడ్డి, కార్యదర్శి పప్పు రమేష్ రెడ్డి, రావులపాలెం గ్రామ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కోటా శ్రీ హరి, రావులపాలెం గ్రామ యూత్ ప్రెసిడెంట్ ఆకుల రవితేజ, నాయకులు పాల్గొన్నారు.

## పారిశుద్య పనులు నిర్వహణలో అలసత్వం వహించరాదు

**– డిప్యూటి ఎంపిడిఓ శేఖర్‌రెడ్డి**



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పారిశుద్య పనులు నిర్వహణలో అలసత్వం వహించరాదని పెద్దాపురం మండల డిప్యూటి ఎంపిడిఓ శేఖర్‌రెడ్డి అన్నారు. మెరుగైన పారిశుద్య నిర్వహణలో భాగంగా తడి–పొడిచెత్త వేరు చేయడంపై మండలంలోని పులిమేరు గ్రామంలో గురువారం పారిశుద్య పనులనిర్వహణను డిప్యూటి ఎంపిడిఓ శేఖర్‌రెడ్డి పరిశీలించారు. దీనిలో భాగంగా గ్రామంలో పెద రామాలయం వీధిలో పారిశుద్యపనులు, ఎస్‌డబ్లూపి షెడ్‌ను పరిశీలించి, అనంతరం ఇంటింటి చెత్త సేకరణ పనులు ఆయన పరిశీలించి, ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో డ్రైన్లు, మెయిన్‌రోడ్లులను పరిశీలించి పంచాయతీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఇంటి స్థాయిలోనే చెత్త వర్గీకరణ చేయడం వలన గ్రామం శుభ్రంగా, ఆరోగ్యకరంగా మారుతుందని, పరిశుభ్రతలో ప్రతీ ఒక్కరి బాధ్యత అవసరమని, ఆయన తెలిపారు. అలాగే గ్రామాభివృద్ధిలో ప్రజల పాత్ర ఎంతో ముఖ్యమని, ప్రతీఒక్కరూ ముందుకు వస్తే శాశ్వత పరిశుభ్రత సాధ్యమవుతుందని తెలిపారు. దీనిలో భాగంగా గ్రామస్థులకు అవగాహన కల్పించి, పరిశుభ్రతపై చైతన్యం కల్పించారు. అనంతరం ఐవిఆర్ఎస్ కాల్స్‌పై ఆయన ప్రజలకు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట పంచాయతీ సెక్రటరీ దంగేటి ప్రతాప్, పంచాయతీ, పారిశుద్య సిబ్బంది ఉన్నారు.

# జెఎన్టీయుకెలో ఘనంగా 'ప్రపంచ ఫార్మసిస్ట్ డే'







**కాకినాడ, మేజర్ న్యూస్ :** జవహర్లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ కాకినాడలో సెప్టెంబర్ 25న ప్రపంచ ఫార్మసిస్ట్ డే ని ఫార్మసీ విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. "థింక్ హెల్త్ – థింక్ ఫార్మసిస్ట్" అనే నినాదంతో ఈ కార్యక్రమం జేఎన్‌టీయూకే అలుమ్ని ఆడిటోరియంలో ఉదయం 10 గంటలకు ప్రార్థన గీతం, దీపప్రజ్వలనతో ప్రారంభమై సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది.

కార్యక్రమానికి విశ్వవిద్యాలయ అధికారులు ప్రొఫెసర్ సి.ఎస్.ఆర్.కె. ప్రసాద్, వైస్ ఛాన్సలర్, జేఎన్‌టీయూకే, డా. బి.టి.కృష్ణ, డైరెక్టర్, ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ & టెక్నాలజీ, డా. కె పద్మ ప్రియ, ప్రొఫెసర్ ఆఫ్ ఈసీఈ, డా. బి.భవాని, హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్, స్కూల్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్స్ అండ్ టెక్నాలజీ హాజరైనారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వివిధ ఔషధ పరిశ్రమల ప్రతినిధులు హాజరయ్యారు. ఎం.కృష్ణరావు, అసిస్టెంట్ మేనేజర్, ట్రైచ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, పి.సుధీర్ వర్మా, మేనేజర్ లైజన్, ట్రైచ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, తరుణ్ సారెల్లా, క్యూ ఎ & బిజినెస్ డెవలప్‌మెంట్ మేనేజర్, సెల్డమ్ ఫార్మాస్యూటికల్స్, ఎన్.సతీష్ కుమార్, సీనియర్ మేనేజర్, ఈహెచ్ఎస్, డివిస్ లాబొరేటరీస్ వంటి కంపెనీల నిపుణులు విద్యార్థులతో మట్లాడి, ఫార్మసీ రంగంలో ఉన్న అవకాశాలు, పరిశోధనలో సవాళ్లు, పరిశ్రమ అవసరాలు గురించి విలువైన సూచనలు అందించారు.

ఈ సందర్భంగా వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ సి.ఎస్.ఆర్.కె. ప్రసాద్ మాట్లాడుతూ, "ఫార్మసిస్ట్ కేవలం ఔషధ నిపుణుడు మాత్రమే కాదు, ప్రజల ఆరోగ్య పరిరక్షణలో కీలక భూమిక పోషించే వైద్య సహచరుడు" అని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని ఫార్మసీ విభాగాధిపతి సమన్వయం చేశారు. విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని విద్యా ప్రేరణాత్మకంగా భావించి, భవిష్యత్ పరిశోధనలకు మార్గదర్శకంగా గుర్తించారు.

## నడిపల్లిలో స్వస్థనారి స్వసక్తి పరివార్ అభియాన్



**పెరవలి, మేజర్ న్యూస్ :** నడుపల్లి గ్రామ సచివాలయం నందు సెప్టెంబర్ 25వ తేదీ గురువారం స్వస్థనారి స్వసక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ బీర సత్యవేణి రాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కానూరు పిహెచ్సి వైద్యురాలు డాక్టర్ తేజశ్రీ, సిహెచ్ఓ జయమని, ఏఎన్ఎం జ్యోతి ఎమ్మెల్హెచ్ పి అంజు కానూరు టిడిపి అధ్యక్షులు చిట్టూరి వెంకటనారాయణ, నడుపల్లి టిడిపి అధ్యక్షులు బూరుగుపల్లి రాము, జనసేన అధ్యక్షులు పువ్వుల సత్తిబాబు, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు నడిపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.